

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 203 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 19, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఆడబిడ్డలపై పెరుగుతున్న ఘోరాలు




"కర్ణుని జన్మ రహస్యం చెప్పడానికి భారతంలో శ్రీకృష్ణుడు వున్నాడు. అది దైవకార్యమని నమ్మించడానికి ఆనాడు భూస్వామ్య వ్యవస్థ వుంది.ఆ ఘోరాన్ని వినసొంపుగా వివరించడానికి నేడు ప్రవచనకారులు వున్నారు. స్వర్ణాంధ్రలో ఒకరు,ఇద్దరు కాదు. ఏకంగా 14 మంది చేసిన ఘోర అకృత్యానికి గాను బిడ్డను మోస్తున్న ఆధునిక కుంతికి భర్త ఎవరు? పుట్టబోతున్న ఆ బిడ్డకు తండ్రి ఎవరు? నిస్సహాయురాలైన బాలికపై క్రూరమృగాల కంటే హీనంగా నెలల కొద్దీ అత్యాచారం, నమ్మిన అమ్మాయి నోట్లో బీర్ బాటిల్ కుక్కి చంపగలిగే దుర్మార్గం,అత్యాచారం చేసి మురికి కాల్వలో తొక్కి చంపగలిగే పైశాచికత్వం,భర్త ఎదురుగానే భార్యను రేప్ చేయగలిగే ధైర్యం నేరగాళ్ళకు ఎక్కడిది? పెరుగుతున్న పైశాచికత్వానికి అంతం ఎప్పుడు? ఆడబిడ్డల కోసమే పుట్టానని,ఎక్కడ అకృత్యం జరిగినా అక్కడ ప్రత్యక్షం అవుతానని చెప్పుకున్న ఉప ముఖ్యమంత్రి అయిన స్వయం ప్రకటిత సనాతన ధర్మ పరిరక్షకుడు ఎక్కడీ ఆటవికమైన ఈ ఘోరాలతో స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమేనా?"



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండంల ఏడుగుర్రాలపల్లి గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 14 మంది వాయివరసలు లేకుండా నెలల కొద్దీ అత్యాచారం జరిపారు. నిందితుల్లో తండ్రీకొడుకులు కూడా వుండడం ఆటవికత్వానికి నిదర్శనం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజున జరిగిన విజయోత్సవ ర్యాలీలో తప్పెట

- మిగతా 2లో..



6

## మావోలకు మరో ఎదురుదెబ్బ

రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి

మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి

తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

వివరాలు 7లో



## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

వివరాలు 7లో



## కొండాపై కుట్ర

కాంగ్రెస్ పార్టీ డ్రామాలో భాగమేనా

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్

2

## బేగంపేటకు బాంబు బెదిరింపు కాల్

హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):

బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం 10:30 గంటలకు బేగంపేట్ విమానాశ్రయంలో బాంబు ఉన్నట్లు కొందరు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇవ్వగా.. వెంటనే వారు అక్కడకు చేరుకుని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయంలోని ఉద్యోగులందరినీ బయటకు పంపించి బాంబు స్క్వాడ్, ఎస్పీఎఫ్ పోలీసులు క్షుణ్ణంగా సోదాలు చేశారు. అయితే విమానాశ్రయంలో ఎలాంటి బాంబు లేదని.. అదంతా ఫేక్ కాల్‌గా బాంబు స్క్వాడ్ గుర్తించింది. కాల్ చేసిన నెంబర్ ఆధారంగా ఆగంతకుడిని పట్టుకునేందుకు



## గోదావరి వృధా జలాలను వాడుకోవాల్సిందే

ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే

బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో

ఎమ్మెల్సీ కవిత వెల్లడి

వివరాలు 7లో

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# ఆడబిడ్డలపై పెరుగుతున్న ఘోరాలు

మొదటి పేజీ తరువాయి

(దండోరా) కొడుతూ ఆ అమ్మాయి తండ్రి చనిపోయాడు, తల్లి మానసిక వికలాంగురాలు. నిస్సహాయురాలైన ఆ అబలను మాయమాటలతో లొంగదీసుకుని, అత్యాచారం చేసి,వీడియో తీసి వాటిని బయటపెడతామని బెదిరిస్తూ ఈ ఘోరానికి వీరంతా పాల్పడ్డారు. బాలికలో వచ్చిన శారీరక మార్పులు గమనించిన బంధువులు జరిగిన ఘోరాన్ని తెలుసుకుని తల్లడిల్లిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమయిన వారిని ఊరు దాటకుండా నిందితులు అడ్డుకున్నారు.దొంగలకు, రౌడీలకు,హంతకులకు కులం ఏమిటని మన రాష్ట్ర హెూంమంత్రి గారు ఇటీవల ప్రకటించారు. బాధితులకు కూడా కులం వుంది. ఆర్థిక స్థితి వుంది. దాన్ని బట్టే శిక్ష అయినా, రక్ష అయినా. ఈ సంఘటన అదే మరోసారి రుజువు చేస్తుంది. బాధితురాలు దళితురాలు కాబట్టే కదా ఆసుపత్రి వరకు మాత్రమే చేరింది. నిందితులు పెత్తందారీ కులాల వారు కాబట్టే కదాబీ బాధిత కుటుంబం ఊరు దాటకుండా, పోలీసులు ఊరిలోకి రాకుండా అడ్డుకుంది. ఆ కుంతి రాజమాత కావడానికి, ఈ అభినవ కుంతి అనాథగా మారడానికి కారణం అర్థంకాదా?

అనంతపురం నగరంలో ఇంటర్ చదువుతున్న గిరిజన అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసి, పెళ్ళి పేరుతో నమ్మించి తీసుకెళ్లిన వ్యక్తి గురించి తల్లిదండ్రులు పోలీసులకు స్పష్టంగా చెప్పినా సకాలంలో చర్యలు లేవు. దీని ఫలితం నగర శివారు ప్రాంతాల్లో ఆ అమ్మాయి శవంగా మారడం. అమ్మాయి కుటుంబం తన మీద ఫిర్యాదు చేసిందని, పోలీసులు తనను విచారిస్తున్నారని తెలిసి అమ్మాయి నోట్లో బీరు బాటిల్ కుక్కి హత్య చేయగలగడానికి, ఇంతటి కిరాతకుడిని సకాలంలో పోలీసులు గుర్తించకపోవడానికి కారణం ఏమంటారో పాలకులే చెప్పాలి. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో 11 నెలల క్రితం అదృశ్యమైన బాలిక ఈ రోజుకూ కనిపించడంలేదు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం తూముకుంట గ్రామంలో ఎనిమిదేళ్ళ పసికందును 45 ఏళ్ళ వ్యక్తి అత్యాచారం చేసి ఇసుకలో పాతిపెట్టాడు. విజయవాడ ఆటోనగర్‌లో చెత్త ఏరుకునే మహిళకు భోజనం పెడతామని పిలిచి అత్యాచారం చేసి, చంపేశారు. వైఎస్సార్ కడప జిల్లాలో గోపవరం మండలంలో ప్రేమించలేదని ఇంటర్ విద్యార్థినిపై పెట్రోలు పోసి తగలబెట్టాడో ప్రబుద్ధుడు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పురం గ్రామంలో ఆరు సంవత్సరాల పసికందుపై అత్యాచారం చేసి మురికి కాల్వలో తొక్కి చంపేశాడు మరో కిరాతకుడు. ఇంతటి అరాచకాలకు, దుర్మార్గాలకు తెగబడడానికి కారణం ఏమిటో పాలకులకు తెలియదా?

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళల హత్యలు, అత్యాచారాలపై తీవ్రంగా స్పందించే పార్టీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి తీరు మారుతుంది. నేరాన్ని బట్టి కాకుండా నేరం చేసిన వారి రాజకీయాలను బట్టి పాలకుల వైఖరులు వుంటున్నాయి. నేర తీవ్రతను తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తారు. పౌర సమాజం స్పందనను, తమ రాజకీయ ప్రయోజనాలను బట్టి కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కొందరు నిందితులను ఎన్‌కౌంటర్ చేసి చంపేస్తున్నాయి. అంతమాత్రాన ఈ దుర్మార్గాలు తగ్గడంలేదు సరికదా, ఒకదానికి మించి మరొకటి అత్యంత ఘోరంగా, కిరాతకంగా జరుగుతూనే వున్నాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది 188 మంది బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అంటే సగటున నెలకు 15 ఘటనలు. ఇందులో అత్యాచారం, హత్యకు గురైన వారు 15 మంది. గత వైసిపి పాలనలో ఇలాంటి అనేక సంఘటనలు జరిగాయి. పల్నాడు జిల్లా గురజాల రైల్వేస్టేషన్ దగ్గర ఒడిశాకు చెందిన ఓ మహిళపై గ్యాంగ్ రేప్, గుంటూరు జిల్లా దుగ్గిరాలలో ఓ వివాహితపై అత్యాచారం,హత్య, బాపట్ల జిల్లా రేపల్లెలో వలస కూలీ కుటుంబ మహిళపై సామూహిక అత్యాచారం ఇలా అనేకం జరిగాయి. జగన్ పాలనలో 4,034 మంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారని అప్పట్లో తెలుగుదేశం ప్రకటించింది. దేశంలో 2016-2021 మధ్య అత్యాచారాలు 26.35 శాతం పెరిగినట్లు కేంద్ర నేర గణాంకాల శాఖ ప్రకటించింది. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్, తర్వాత రాజస్థాన్, మహారాష్ట్రలు ఇందులో అగ్ర భాగన వున్నాయి. అక్కడ, ఇక్కడ అనే తేడా లేకుండా మహిళలు, బాలికలపై ఈ ఘోరాలు పెరగడానికి కారణాలు ఏమిటి?

ప్రపంచీకరణ వల్ల వచ్చిన విచ్చలవిడి సంస్కృతి మహిళను వ్యాపార వస్తువుగా మార్చేసింది. ఇంటిలో టీవీలు, బయట భారీ హెూర్డింగుల్లో కనిపించే అశ్లీల వ్యాపార ప్రకటనలు యువతను ఎంతగా ప్రభావితం చేస్తున్నా పాలకులకు పట్టడంలేదు. సెల్‌ఫోన్‌లో అనైతిక, అశ్లీల ఆడియోలు, వీడియోలు, రీల్స్‌కు అడ్డు అదుపూ లేదు. బాలురు, యువత అవకాశం వుంటే చాలు సెల్‌ఫోన్‌లో గడిపేస్తున్నారు. ప్రభుత్వాలు చెబుతున్నా నియంత్రణ మాటలకే పరిమితమవుతోంది. టీవీ సీరియళ్లు, సినిమాల్లో ద్వంద్వార్థపు మాటలు, పాటలు పసిపిల్లల మెదళ్ళను విషతుల్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఆదాయం కోసం మద్యం అమ్మకాలు పెంచుతున్నాయి. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు పాఠశాలల పిల్లలకు కూడా అందుబాటులో వుంటున్నా వాటి పట్ల కఠిన చర్యలు లేవు. బర్త్‌డేలు,న్యూఇయర్ ఫంక్షన్‌ల పేరుతో మద్యపానం సేవించడం, రోడ్లపై వికృతంగా ప్రవర్తించడం హీరోయిజం అయ్యింది.

రాజకీయ పార్టీలు అనుసరించే విధానాలు ఈ హత్యలు, అత్యాచారాలు పెరగడానికి మరో కారణం. మతోన్మాదం తలకెక్కిన ముష్కరులు మత ఘర్షణల సందర్భంగా మహిళల పట్ల ఎంత పాశవికంగా ప్రవర్తిస్తారో బిల్కిస్ బానో పై జరిగిన సామూహిక అత్యాచారం ఒక సజీవ ఉదాహరణ.గర్భాన్ని కోసి పిండాన్ని త్రిశూలంతో పొడిచి హత్య చేసిన సంఘటన, గర్భగుడిలో అభం,శుభం తెలియని బాలికపై అత్యాచారం, హత్య ఉన్మాదానికి పరాకాష్టలు. అధికారంలో వున్న వారు వీరికి అండగా నిలవడం,క్షమాభిక్షలు పెట్టడం, వీధుల్లో ఊరేగింపులు కిరాతకులకు కొండంత బలాన్ని ఇస్తూ రెచ్చిపోయేలా చేస్తున్నాయి. అధికారం అండగా వుంటే చాలు! తాము ఏమి చేసినా చెల్లుతుందని నేరగాళ్ళు బలంగా నమ్మే స్థాయికి మన రాజకీయ, పాలన వ్యవస్థ దిగజారింది. దళిత, గిరిజన, ఆర్థికంగా వెనుకబడిన మహిళలపై అకృత్యాలకు పాల్పడడానికి తరతరాలుగా మెదళ్లలో పాతుకుపోయిన భూస్వామ్య భావజాలం మరో కారణం. నేరాన్ని బట్టి కాకుండా కులాన్ని బట్టి స్పందించే మనస్తత్వం అన్ని స్థాయిల్లో తరతమ తేడాలతో వుంది. అగ్రకులం వారు చేసిన ఇలాంటి నేరాల్లో అత్యధికం పంచాయితీల పేరుతో ఎక్కడికక్కడ ముగిసిపోతున్నాయి. ఆర్థిక స్థితిని బట్టి అధికారుల స్పందన వుంటుంది. నిందితులు ధనికులైతే వారి వెనుక అధికార పార్టీలు వుంటాయి. దాన్ని బట్టి పోలీసులు, ఇతర అధికారులు ప్రవర్తించే తీరు వుంటుంది. అందుకే నిందితుల్లో చట్టమంటే భయం వుండడంలేదు. నేరం పట్ల పశ్చాత్తాపం లేదు. సమాజాన్ని అన్ని విధాలా పతనావస్థకు చేరుస్తున్న ప్రపంచీకరణ వ్యాపార సంస్కృతిని ప్రజల్లో వివరించాలి. ఎందుకు ఆటంకంగా వున్న మతతత్వ, కార్పొరేట్ శక్తులను, పెత్తందారీ రాజకీయాలను ఎదుర్కోవాలి. వేషాల మాటున చేస్తున్న మోసాలను నిలదీయాలి.

# కొండాపై కుట్ర

**కాంగ్రెస్ పార్టీ డ్రామాలో భాగమేనా**
**డాక్టర్, బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అణగారినివర్గాల ఆశాజ్యోతి... బడుగు, బలహీనవర్గాలకు భరోసా... ఓరుగల్లు ప్రాంతంలో అన్నివర్గాలకి నిత్యం... అనునిత్యం అండగా ఉండే నాయకుడు మా కొండా మురళి నిత్యం పేదలు... కడు బీదలు కోసం ఆయన అహర్నిశలు పోరాటం చేస్తుంటాడు. నక్సలైట్లు,పోలీసుల మధ్య సంఘర్షణ పూరిత వాతావరణాన్ని తగ్గించేందుకు ప్రాణాలు కూడా లెక్క చేయకుండా అలుపెరగకుండా కృషి చేసిన నేత మా కొండా మురళి అన్న దొరతనం... పటేల్ తనం పేద ప్రజలకు ఒక శాపంగా మారిందని...అందుకే పటేల్, పట్వారి వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ప్రాణాలకు ఎదురొడ్డి మరీ పోరాడిన ధీరుడు మన కొండా మురళి అన్న.

ఆఖరికి తన పేరులో కూడా పటేల్,రావు అనే పేరును పరిత్యాగం చేసిన గొప్ప నాయకుడు ఇప్పటి రాజకీయ వ్యవస్థలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం కొండా మురళి మాత్రమే. పోలీసు ం నక్సలైట్ సంఘర్షణలో ఆయనపై నక్సలైట్లు కూడా ఫైరింగ్ చేశారు... ఆ కాల్పులను ఎదుర్కొంటూ తన శరీరం మొత్తం బుల్లెట్ల గాయాల పాలైన గాని మొక్కవోని సంకల్పంతో తను ఎంచుకున్న లక్ష్యం కోసం పేద ప్రజలకి న్యాయం చేయాలన్న సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న మహా నాయకుడు. అయితే,ఆయనకి గన్మెన్లు ఉండడం అనేది ఈరోజు కొత్త విషయం కాదు. దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యవహారం అది. ఆ విషయం ఈరోజు రాజకీయం చేయడం వారి కురుచ బుద్ధికి నిలువెత్తు నిదర్శనం. 1993 నుంచే ఆయనకు గన్మెన్లు ఉన్నారు. సుమారు 25 సంవత్సరాల నుంచి ఆయన గన్మెన్ల నుండి సేవలు పొందుతున్నారు. కొన్ని సందర్భాల్లో గత పాలకులు ఆయనకు గన్మెన్లను తీసేసి ఆయన ప్రాణాలకు హామీ తలపెట్టాలని చూసిందన్న విజయం తెలిసిందే. ఆ సమయంలో మురళీ అన్న న్యాయస్థానాలను ఆశ్రయించి ఆయనకి గన్మెన్లను ఇవ్వాలని కోర్టు ప్రభుత్వానికి ఆదేశం ఇచ్చిన పరిస్థితి ఉంది. అప్పటికీ... ఇప్పటికీ వరంగల్ గడ్డమీద పెద్ద మాస్ లీడర్ మా మురళి అన్న. అంతటి మాస్ లీడర్ ఏ ప్రదేశానికి వెళ్ళినా వరంగల్లో ఆయన చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన ఏ ప్రాంతానికి వెళ్ళినా కనీసం 1000 నుంచి 1500 మంది స్వచ్ఛందంగా ఆయన అభిమానులు ఆయన్ను చూసేందుకు వస్తారు. అటువంటి సందర్భంలోనే ఇటీవల ఆయన వరంగల్లో ఒక ప్రదేశానికి వెళితే... జనం భారీ స్థాయిలో తరలివచ్చారు. ఆ సందర్భంలో అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఉండాలని... స్థానిక పోలీసులు ఆయనకు ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. దాన్ని ఈ అగ్రకుల సోషల్ మీడియా, మోథెబరి నాయకులుగా చెప్పుకునే పెద్దకుల పెద్దలు ఇష్యూ చేయడం బీసీలపై కుట్రగానే భావించాలి. మరి నిత్యం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో మన సీఎం రేవంత్ రెడ్డి గారి తమ్ముళ్లు తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డికి ఏ విధంగా పోలీసులు, కలెక్టరులు పెద్ద ఎత్తున ఎస్కార్ట్ ఎందుకు ఇస్తున్నారు. ఈ విషయంపై స్వయంగా సీఎం సమాధానం చెప్పగలరా? వరంగల్లో కడియం శ్రీహరి అల్లుడు కీ పోలీసులు ఎందుకు ఎస్కార్ట్ ఇస్తున్నారు. ఇదే వరంగల్ లో... వేం నరేందర్ రెడ్డికి ఆయన కుటుంబీకులకు ఎందుకు పెద్ద ఎత్తున పోలీసులు ఎస్కార్ట్ ఇస్తున్నారు. వాళ్లందరికీ పోలీసులు ఎస్కార్ట్ ఇస్తున్నప్పుడు...అక్కడి పోలీసులకు ఎటువంటి మెమోలు జారీ చేయనప్పుడు ...కేవలం కొండ మురళి అన్నకి ఎస్కార్ట్ ఇచ్చారని మెమో జారీ చేస్తున్నారంటే ఏమనుకోవాలి. అంటే ఈ ప్రభుత్వానికి, పోలీసులకి బీసీలు అంటే అంత చిన్న చూపా? పోలీసులు,ప్రభుత్వం బీసీ వ్యతిరేకమా. బీసీల అంటే గిట్టడం లేదా కాంగ్రెస్ ప్రభుత్వానికి. రెడ్డి రాజ్యమా... కాంగ్రెస్ ప్రభుత్వం అంటే... అగ్రకులాల రాజ్యమా? అనుకోవాలా? ఒకవేళ వరంగల్లో పోలీసులు కొండ మురళి అన్నకి ఎస్కార్ట్ ఇచిన వారికి మెమోరీ ఇచ్చారు అంటే... వేరే ప్రాంతాల్లో కూడా అధికారంలో లేని వారికి ఎస్కార్ట్ ఇచ్చినపుడు వారికి కూడా పోలీసులు మెమో ఇవ్వాలి కదా... వాళ్ళు నిజంగా పారదర్శకంగా వ్యవహరించి ఉంటే. ఇది కాంగ్రెస్‌లో ఉన్న రెడ్డిల ద్వంద విధానం కాదా... కపటనీతి కాదా? ఒకవైపు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ... బీసీ సిద్ధాంతం...బీసీ నినాదం... బీసీలకు హక్కులు కాపాడాలి... బీసీలు వెనుకబడ్డ వాళ్ళు... వారి కోసం ప్రయత్నం చేస్తుంది మా పార్టీ అంటారు... ఇక్కడ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ... ఒక బీసీ బిడ్డ కొండ సురేఖ,బీసీ నాయకుడు కొండ మురళి అన్న పోలీసులు చిన్నపాటి రక్షణ ఏర్పాటు చేస్తే దాన్ని సహించలేకపోతున్నారు ఈ రెడ్డి రాజకీయ నాయకులు.వారి చెంచాలు నాయకులు. పోలీస్ డిపార్ట్మెంట్ ఇచ్చే మెమోలు కావాలని బయట పెట్టింది ఎవరు దీనికి వరంగల్ సీపీ స%శీ%ప్రీత్ సింగ్ సమాధానం చెప్పాలి. కావాలని బీసీ బిడ్డలైన కొండ మురళి అన్న, కొండ సురేఖ మీద ఉద్దేశపూరీత దాడి జరుగుతుంది. దీని ఖండించేందుకు ఈరోజు బీసీ సమాజం అంతా ఏకమయ్యింది. అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్త కొండ మురళి అన్న మీద...టిడిపి నుంచి వలస వచ్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈరోజు దాడి చేస్తే చూస్తూ సహించేది లేదు.



# బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం

**గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రాని తీర్మానం**
**రాష్ట్రప్రయోజనాలు కాపాడడంలో రాజీపడం**
**మీడియాతో సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించు కున్నారని అన్నారు. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి-బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం అని వివరించారు. నిజానికి రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. '2192016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.

# పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన: సిఎం చంద్రబాబు



**అమరావతి,జూన్18(జై భీమ్ న్యూస్):**

పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించాలని, వేధింపులకు పాల్పడవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పన్నులను సకాలంలో వసూలు చేయాల్సిందేనని అయితే ప్రజలపై ఒత్తిడి తేవద్దన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వ్యవస్థలో లొసుగులు వాడుకొని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించాలని ఆదేశించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ

**సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,జూన్18జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గాంధీ భవన్ నుంచి వచ్చే ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించినట్టు మంత్రి వెల్లడించారు.

# ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జూన్18జై భీమ్ న్యూస్):**

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలానగర్ లేఅవుట్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. పైసా పైసా జమచేసి పిల్లల భవిష్యత్ కోసం ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనే వ్యక్తి కబ్జాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటిస్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో ఇరువర్గాలతో భేటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, భూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

### బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

**హైదరాబాద్,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

**ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ**

**భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

## హిందీ బోధన తప్పనిసరి కాదు

**మరో భాషను ఎంచుకునే అవకాశం ఉంది**

**హిందీపై వెనక్కి తగ్గిన మహారాష్ట్ర ప్రభుత్వం**

**ముంబై,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వ్యతిరేకత రావడంతోనే వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అయితే తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాలనుకునే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతో పాటు ఉద్ధవ్ ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

## డిఎన్ఎ పరీక్షలతో మృతుల గుర్తింపు

**గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత**

**అహ్మదాబాద్,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లోప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీరీ భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డెన్ఎ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్‌యే పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది.

## బనకచర్లతో వచ్చే నష్టమేమిటో

**ఉత్తమ్‌కు ఎంపి అర్వింద్ సూటిప్రశ్న**

**హైదరాబాద్,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పమంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భాజపా భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి ప్లలెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం భారాస. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు. భాజపాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను సిట్ పిలవలేదు. మహేశ్‌కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదని అర్వింద్ వ్యాఖ్యానించారు.

## ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

**సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై ఫైటర్ జెట్లు దాడి**

**న్యూఢిల్లీ,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సాఎ÷-లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించిన్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్ కథనం ప్రకారం ఈ కేంద్రంలో సుమారు 50,000కు పైగా సెంట్రి ఫ్యూజ్‌లను అమర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిలో 14,000కు పైగా అమర్చారు. వాటిల్లో చాలావరకు ఈ దాడిలో దెబ్బతిని ఉండొచ్చని అంచనా.

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

**గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్ 18(జై భీమ్ న్యూస్):**



ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడుగని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**వివరాలు వెల్లడించిన ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

సుబేదారి పోలీస్ స్టేషన్ కి చెందిన ఏఎస్ఐ పాపయ్య, కానిస్టేబుల్స్ మారేపల్లి. ప్రభాకర్, సత్యనారాయణతో కలిసి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మినీ గూడ్స్ వాహనం ను పోలీసు వారు ఆపే ప్రయత్నం చేయగా ట్రాలీ డ్రైవరు ఆపకుండా వెళ్ళుచుండడంతో పోలీసు వారు ట్రాలీని వెంబడించి పట్టుకొని చూడగా అందులో తెల్లని ప్లాస్టిక్ సంచులలో పిడిఎస్ బియ్యం ఉన్నాయి. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులైన పల్లెపాటి సమ్మిరెడ్డి తండ్రి మల్లారెడ్డి టీవీ టవర్ కాలనీ, హనుమకొండ, మాలోతు. వీరన్న, తండ్రి పంతు నాయక్, దేవగిరిపట్నం, ములుగు జిల్లా, మోతే.రామాంజ నేయులు, తండ్రి పోచయ్య, గ్రామం నాగూర్లపల్లి, మండలం రేగొండ, జిల్లా జయశంకర్ భూపాలపల్లి వాసులమని తెలిపినారు. వీరు ముగ్గురు కలిసి వివిధ కాలనీలలో, ప్రాంతాలలో తిరుగుతూ ధర 20 రూపాయలకు కొనుగోలు చేసి ఇట్టి బియ్యాన్ని అవసరం ఉన్నవారికి ఎక్కువ ధరకు అమ్ముకొని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి ములుగు మండలం జంగాల పెల్లిలో ఉన్న సమ్మిరెడ్డి కి చెందిన శ్రీ వెంకట సాయి రైస్ మిల్ లో రీసైక్లింగ్ చేయించడం కోసం జంగాలపెల్లికి వెళ్తుండగా తిరుమల జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 1,60,000 ఉంటుందని చెప్పినారు. వెంటనే పోలీసులు వాహనంను స్వాధీన పరచుకొని ఇట్టి ముగ్గురు



వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ పాపయ్య కానిస్టేబుళ్లు మారపల్లి ప్రభాకర్, సత్యనారాయణలను అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్.

# ట్రాఫిక్ జంక్షన్ లను సందర్శించిన డీసీపీ అండ్ ఆర్డర్ ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు ఎంజీఎం జంక్షన్, పోచమ్మ మైదాన్ జంక్షన్, వరంగల్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి, వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణకి ట్రాఫిక్ సంబంధించిన పలు సూచనలు చేయడం జరిగింది. ఎంజిఎం జంక్షన్ లో జెమినీ వైపు నుండి పోచమ్మ వైపుగా వెళ్ళు ట్రాఫిక్ సిగ్నల్స్ కి, అడ్డుగా ఉన్న పాత సిగ్నల్ పోల్స్ ని వెంటనే తొలగించాలని, పోచమ్మమైదాన్ జంక్షన్ లో తిరుమల ఎలక్ట్రానిక్స్ నుండి దేశాయిపేట వైపుగా ఫ్రీ లెఫ్ట్ కోన్స్ ఏర్పాటు చేయాలని, వరంగల్ చౌరస్తాలోని భద్రకాళి డ్రెస్సెస్ షాపు ఎదురుగా ఉన్న మ్యాన్ హోల్ గూర్చి జిడబ్ల్యుఎంసి ఏఈకి తెలియపరచి అట్టి సమస్యను పరిష్కరించాలని, హెడ్ పోస్ట్ ఆఫీస్ పాయింట్లో అండర్ బ్రిడ్జి నుండి చౌరస్తా ఫ్రీ లెఫ్ట్ రూట్ లో అడ్డుగా ఉన్న ట్రాఫిక్ బూతుని వెంటనే తీసివేయాలని చెప్పినారు. అలాగే జంక్షన్ లో ట్రాఫిక్ సిబ్బంది అలర్ట్ గా ఉండి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# మహిళా పరిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వీ హబ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఎస్ హెచ్ జి, మహిళా పరిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీ హబ్ (విమెన్ ఇంట్రెప్రెనేర్స్ హబ్, మినిస్ట్రీ అఫ్ ఐతే, సి, గౌట్. అఫ్ తెలంగాణ) డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్.హెచ్.జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎమ్ఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎమ్ఎస్ఎంఈ నిధులతో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, ఎమ్ఎస్ఎంఈలకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది. దీనిలో భాగంగా టెక్స్ టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, మరియు హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, డైవర్సిఫికేషన్, బ్రాండింగ్, మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జ తెలిపారు. కాగా నిర్వహించిన ఈ బూట్క్యాంప్ లో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ శ్రీనివాస్, జీఎం, ఇండస్ట్రీస్ నవీన్ కుమార్ మరియు వీ హబ్ టీమ్ పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 405వ రోజు అన్నదాన కార్యక్రమం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యువనేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన కీ.శే బైరిశెట్టి బాబురావు (జ్ఞాపకార్థంగా) 11 సంవత్సర వర్ధంతి సందర్భంగా భార్య బైరిశెట్టి అంజమ్మ, కూతురు తోగరు మంజుల - రమేష్ సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండలోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 405వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్య బైరిశెట్టి అంజమ్మ, కూతురు తోగరు మంజుల - రమేష్, బైరిశెట్టి కార్తీక్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ రామకృష్ణ రావులను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన



స్నేహ శబరీష్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదేవిధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా బల్దియా కమిషనర్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం వరంగల్ మున్సిపల్, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించి పలు అంశాలపై ఇరువురు అధికారులు చర్చించారు.

## డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ తనిఖీలు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో వరంగల్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్‌లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐ శివకేశవులతో పాటు.. ఆర్.ఎస్ఐలు మనోజ్, నాగరాజు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇకపై గ్రామీణ తాగునీటి సమస్య ఫిర్యాదుల కోసం నాలుగు అంకెల టోల్ ఫ్రీ నంబర్

**ప్రజలకు సులువుగా గుర్తుండేలా నూతన నంబర్**
**సీఎం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 11-అంకెల టోల్ ఫ్రీ నంబర్ స్థానంలో 1916**
**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టోల్ ఫ్రీ నెంబర్**
**టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్న మిషన్ భగీరథ సిబ్బంది**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మిషన్ భగీరథ శాఖలో ప్రజల గ్రామీణ తాగునీటి సమస్య ఫిర్యాదులను పరిష్కరించడానికి 1800-599-4007 (11-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంది. మిషన్ భగీరథ ఈ టోల్ ఫ్రీ నంబర్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు, పైన చూపిన 11-అంకెల టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నందున, మిషన్ భగీరథ విభాగం గ్రామీణ ప్రజల తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకొనడానికి ప్రస్తుతం ఉన్న 1800-599-4007 (11-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ కు బదులుగా నాలుగు అంకెల 1916 (4-అంకెల) నంబర్ తో ఫిర్యాదులను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ నాలుగు అంకెల 1916 (4-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ తో ప్రజలు రాష్ట్రంలో ఎక్కడి నుండైనా తమ తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

# తెలంగాణా రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పి. రమేష్ కుమార్ కు రూ 3,07,610/- చెక్కు అందజేత




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది తమ ఒక రోజు బేసిక్ పే రూపాయలు 3,07,610/- (రూపాయలు మూడు లక్షల ఏడువేల ఆరువందల పది రూపాయలు మాత్రమే) అర్మేడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ గా, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో, విశ్వవిద్యాలయ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణా రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పి. రమేష్ కుమార్ కు అందచేసినట్టు అసోసియేషన్ అఫ్ కాకతీయ యూనివర్సిటీ (అకుట్) అద్యక్షులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సైనికులు అంటే గౌరవం అని, వారి సేవలు చిరస్మరణీయము అని, దేశ ప్రజల అంతర్గత, బహిర్గత భద్రత లో సైనికులు సర్వీస్ లో ఉన్నప్పుడు, సర్వీస్ పూర్తీ చేసిన తరవాత కుడా సేవలు ప్రజలకు అందిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ పి. రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందం గా సేకరించిన సైనిక వెల్ఫేర్ ఫండ్ ను సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని, దీని విషయంలో పారదర్శకత, జవాబుదారితనం ఉంటుందని, సైనిక వెల్ఫేర్ ఫండ్ కు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్నాయి అని, వారి అబివృద్ధి, ఉపాది కోసం ఎన్నో స్కీం ల కోసం ఖర్చు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. సత్య శ్రీ, ఎం. రమేష్ కుమార్, ఎ. సుధాకర్, కే. సుమన్ పాల్గొనగా అకుట్ కార్యదర్శి డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ వందన సమర్పణ గావించారు, విశ్వవిద్యాలయ అకుట్ బాధ్యులు పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో భూ భారతి రెవెన్యూ సదస్సు




హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్

హసన్ పర్తి మండల కేంద్రంలో రైతువేదికలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. హసన్ పర్తి రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో పాల్గొన్న హన్మకొండ ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, తహసిల్దార్ చల్లా ప్రసాద్ డిప్యూటీ తాహసిల్దార్ ఎండీ రహీం మండల రెవెన్యూ అధికారులు ఫజిల్. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్ధం ఏర్పాటు చేసిన భూ భారతి రెవిన్యూ సదస్సును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార స్వామి రాజేంద్రప్రసాద్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ వరంగల్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎల్ఐసి వెంకన్న, దేవస్థాన మాజీ చైర్మన్ బస్కురి శ్రీనివాస్ ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, మాజీ డైరెక్టర్లు వేల్పుల సదానందం, యూత్ అధ్యక్షులు తాళ్ల మధు, కొండమిది సంతోష్, మాజీ సర్పంచ్ చిర్ర తిరుపతి, రైతులు నన్నుమ్ శెట్టి స్వామి మారేపల్లి రామచంద్రారెడ్డి, పర్ష సతీష్ తదితర రైతులు పాల్గొన్నారు.



# లాల్ దర్వాజా బోనాలు వరంగల్‌లో ప్రారంభం

వరంగల్ జై భీమ్ న్యూస్

హైదరాబాదులో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాళి లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలను వారి దేవదాయ శాఖ వారు ఈ సంవత్సరం నుండి వరంగల్ మహానగరంలో వరంగల్ మహానగరంలో నిర్వహించుటకు నిర్వహించుటకు చేస్తున్నారు సన్నాహాలు. కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశముల ప్రకారం సింహవాహినీ శ్రీ మహాంకాళీ దేవస్థానం, లాల్దదర్వాజ, హైదరాబాద్ వారు తెలంగాణా సంస్కృతి, సంప్రదాయములను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయుటకు గత 11 సంవత్సరములుగా దేశం నలుమూలలా ఈ బోనాల కార్యక్రమం అమలు పరుస్తూ ఈ సంవత్సరం నుండి వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ముఖ్య అతిథిగా తెలంగాణా అటవీ పర్యాటక, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, గౌరవ అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజక వర్గ



శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిలు చేతుల మీదుగా శ్రీ భద్రకాళీ అమ్మవారికి బంగారు బోనం సమర్పించుట జరుగును. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి బోనం సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాల అధికార, అనధికార రాజకీయ నాయకులు పాల్గొంటారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరుచున్నామన్నారు.

# కార్మికులకు న్యాయం చేపించిన శ్రీకాంత్ రావణ్

హొస్కోటే ( బెంగళూరు గ్రామమంతా జిల్లా ) జై భీమ్ న్యూస్ :

కర్ణాటక రాష్ట్ర బెంగళూరు గ్రామమంతా జిల్లా హొసకోట్ తాలూకాలోని సులిబెలే లోని ముత్సంద్ర గ్రామం సమీపంలో ఉన్న "రిలెన్స్ ట్రెఎండ్స్" వేర్‌హౌస్‌లో పనిచేస్తున్న సుమారు 150 మంది కార్మికుల నెలసారి జీతం కార్మికులకు ఇవ్వకుండా, వారికి ఇచ్చిన సెలవు రోజుల కంటే ఎక్కువగా తగ్గించి మరియు దీనికి తోడు, వస్తువులు తప్పిపోయాయనే సాకుతో కంపెనీ కార్మికులను మోసం చేస్తోంది. ఈ విషయం భీమ్ సేవా సమితి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ రావణ్ దృష్టికి వచ్చిన వెంటనే, వారి బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించి యాజమాన్యంతో చర్చలు జరిపింది. వారు బాధ్యతారహితంగా సమాధానం ఇచ్చిన వెంటనే, వారు కంపెనీ ముందు నిరసన తెలిపారు. వెంటనే "రిలెన్స్ ట్రెఎండ్స్" వేర్‌హౌస్ యాజమాన్యం స్పందించి కార్మికులకు చెల్లించాల్సిన డబ్బును, తగ్గించిన జీతంతో సహా, యాజమాన్యం మరియు కాంట్రాక్టర్లు వారంలోపు చెల్లించడం ద్వారా న్యాయం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాధర్ బి. సి, డ్రైవర్ యూనిట్ జిల్లా అధ్యక్షుడు మునిరాజ్ బి ఆర్,ఆటో యూనిట్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ సి, లేబర్ యూనిట్ జిల్లా అధ్యక్షుడు వరుణ్ రాజ్ చక్రవర్తి, యూత్ యూనిట్ అధ్యక్షులు రవితేజ్,నితిన్,కుమార్ మరియు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.







# హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ

**ఎపి అభివృద్ధిపై పలు విషయలు వెల్లడి**
**పాదయాత్రపై రూపొందించిన బుక్ అందచేత**

న్యూఢిల్లీ,జూన్18జై భీమ్ న్యూస్):

ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చు కోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశాను అని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.



# రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమా

**జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రైతులకు పంటల సాగుకు ప్రభుత్వం రైతు భరోసా పథకంతో మద్దతుగా నిలుస్తుందని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు వానాకాలం పంట సాగులో పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతు భరోసా పథకం కింద హనుమకొండ జిల్లాలోని 1,28,900 మంది లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో రూ.108.51 కోట్లను జమ చేసిందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారు రైతుల ఖాతాల్లోనే నేరుగా రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని జమ చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ బుధవారం తెలిపారు.

# సీనియర్ రిపోర్టర్ మూల కుమారస్వామికి మాతృవియోగం

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

మడికొండలో సీనియర్ రిపోర్టర్( ఆంధ్రజ్యోతి) క విధులు నిర్వహిస్తున్న మూల కుమారస్వామి తల్లిగారైన మూల లక్ష్మి (98) కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో చేరినారు. చికిత్స పొందుతున్న లక్ష్మీ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మీ అంత్యక్రియలు గురువారం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆమె కుమారుడు కుమారస్వామి తెలిపాడు. మృతురాలి కుమారుడు కుమారస్వామి అలియాస్ ఆర్ట్ కుమార్ 15 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో పనిచేస్తూ ఉన్నారు. లక్ష్మీ మృత విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు మీడియా మిత్రులు కుమారస్వామిని పరామర్శించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వచ్చే స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులకు భాగస్వామ్యం కల్పించాలి !

ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళ
విభాగాధిపతిజి
ప్రభుత్వ పాలనా శాస్త్రం
మానవ వనరుల నిర్వహణ శాస్త్రం
కాకతీయ యూనివర్సిటీ,
వరంగల్ అర్బన్.. 9866067910

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

సభ్య సమాజంలో దివ్యాంగుల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంస్కృతి వాటాలను సవ్యాంగులు దోపిడీ చేయడం షరా మాములుగా మారిందనేది జగమెరిగిన సత్యం. సమాజంలో నా మతం, కులం, ప్రాంతమని నయా ప్రేమలు ఓలకపోసే వారు అదే మతం, కులం, ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులను ఎందుకు ఆమడ దూరంలో పెట్టుతూ అతి చులకనగా చూడటం అంతు పట్టని సమస్యగా మిగిలి పోతుంది. తరాలు మారిన దివ్యాంగుల తలరాతలు మారకుండా వీరికి రావలిసిన వాటాలను, ఫలాలను అందకుండా సవ్యాంగులు దోపిడీ చేయడం హ్యేయనీయం. ఒకటి, రెండు శాతం ఉన్న కులాలే రాజ్యాలు ఏలుతుంటే ఇరవై శాతం ఉన్న దివ్యాంగులు అటూ రాజ్యాధికారాన్ని సాధించుకోలేక ఇటూ రాజ్యాంగ అధికారాన్ని ఉపయోగించుకోలేక అన్ని సాధికారితాలకు దూరం అవుతున్నారు. పాలనా పరంగా రాజకీయంగా దివ్యాంగులకు భాగస్వామ్యం లేకపోయేసరికి మరింత సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దివ్యాంగులకు కనీస హక్కులు, సహజ న్యాయలు అందేటట్లు పాలక పక్షాలు చేయడం లేదు. వైకల్య వివక్షత లేని సమాజ నిర్మాణ లక్ష్యాలను మానవ హక్కుల కోణం నుండి పరిశీలన చేయించాలి. నిత్య జీవితంలో హింసను అరికట్టడానికి దివ్యాంగులకు ఉన్న చట్టాలను అమలు పర్చాలి. మానవ హక్కులకు, దివ్యాంగుల హక్కులకు గల పరస్పర సంబంధాన్ని నిరంతరం బేరిజ్ చేసి అధ్యయనం చేయించాలి. పాలనా వ్యవస్థలు నడిపే ఉన్నత స్థాయి అధికారులు గాని, రాజకీయ అధిపతులు గాని, మంత్రాంగ వేత్తలు గాని దివ్యాంగులు లేక పోయేసరికి వీరి జీవితాలు ఆదివారం అమావాస్య అర్ధరాత్రి ఎండలు కాసినట్లుగా వర్ధిల్లుతుంది. దివ్యాంగులు అన్ని వివక్షతలను దిగమింగుకొని, నిగ్రహించుకొని, కన్నులు దాటాని కన్నీళ్లతో రాజకీయ పక్షాలకు ఎంత దగ్గర అవుదామన్నా ఓటు వేసే యంత్రాలుగా వినియోగించుకొన్న తర్వాత ఆమడ దూరంలో పెట్టుతున్నారనేది యాదర్థం. కంచే చేను మేసినట్లుగా రక్షించవలసిన పాలనా వ్యవస్థలు, రక్షణ వ్యవస్థ లు దివ్యాంగుల పట్ల నిమ్మకు నిరేత్తి నట్లుగా వ్యవహరించటం కడు శోచనీయం. ఏ పార్టీ చరిత్ర చూసిన ఏముంది గర్వకారణమన్నట్లుగా దివ్యాంగుల ఓటు బ్యాంకును ప్రతి ఎన్నికల్లో దోపిడీ చేయడం పరిపాటిగా మారిందనుటలో ఎటువంటి సందేహం లేదు. 2004 వరకు అప్పటి సీఎం చంద్రబాబు పాలనలో దివ్యాంగులను పరికరాలకే పరిమితం చేసినారని 2007 లో నుంచి పద్మశ్రీ మంద. కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు



దివ్యాంగులు చేయడం మూలంగా అప్పటి సీఎం వైయస్ఆర్ సానుకూలంగా స్పందించటం జరిగినది. తర్వాత దివ్యాంగులు ఒక్క వైపు తన హక్కుల కోసం పోరాటం చేస్తూనే మరొక్క వైపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం ఉద్యమాలు చేయడం జరిగిందనేది వాస్తవం. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాల కేసీఆర్ పాలనాలో ఒక పెన్షన్ కే దివ్యాంగులను పరిమితం చేసి ఎన్నో విధాలుగా అవమాన పర్చడమే కాక మోసం చేయడం జరిగినది. దీని మూలంగా గంపెడు ఆశతో "మార్పు " కోసం దివ్యాంగులందరు 2023 లో కాంగ్రెస్ కు బ్రహ్మ రధం పట్టి గెలిపించట%శీ% చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో పేజీ 8,అంశం 8 లో స్థానిక ఎన్నికల్లో ఛత్తిజ్ గడ్ తరహా లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈమధ్యనే మన పొరుగు ప్రక్క రాష్ట్రం తమిళనాడులో స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులను నామినేటెడ్ పద్ధతిలో భాగస్వామ్యం చేయడానికి చట్టం చేశారు. ఇట్లానే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ రిజర్వేషన్స్ కల్పిస్తే ప్రతి గ్రామ పంచాయతీలో వార్డ్ మెంబర్ గా ఒక పురుష, మహిళ దివ్యాంగులకు అవకాశం కల్పించిన 25,000 మందికి అవకాశం కల్గుతుంది. ఇప్పుడు జూలై లో జరిగే స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించకపోతే హామీని తుంగలో తొక్కినట్లే అవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయినా కానుంచి అన్ని వర్గాలకు వరాల మీద వారాలు ప్రకటిస్తూ దివ్యాంగులను పూర్తిగా విస్మరించటం అత్యంత విచారకరమైన విషయం.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఆరు వెయ్యిలు పెన్షన్ ఊసే లేకుండా కళ్ళు ఉండి కాభోదుల వలే పాలనా చేయడం మూలంగా ఏడాదిన్నర నుండి జీవ శవాలుగా దివ్యాంగులు బ్రతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, ప్రజా ప్రతినిధులు ఎన్ని ఊకదంపుడు ప్రస%వా%గాలు ఎన్ని చెప్పిన దివ్యాంగుల జీవితాల్లో వెలుగు కల్పించకపోగా అడుగడుగునా అత్యంత వివక్షతకు, దోపిడీ, పీడన, అపహాస్యాలకు, అవమానాలకు, అన్యాయాలకు ఒక వైపు గురి చేస్తూ మరొక్క వైపు సాంఘిక న్యాయం, ఆర్థికభివృద్ధి, రాజకీయ చైతన్యం, అభివృద్ధి, మానసిక వికాసం చెందే విధంగా ఏ పాలనా పరమైన చర్యలు చేపట్టడం లేదు. చివరికి దివ్యాంగుల కమిషన్, ప్రత్యేక కోర్ట్ వంటి దివ్యాంగుల హక్కుల చట్టాలైనా అమలు చేయకపోవడం మూలంగా పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వం, అజ్ఞానం, అనారోగ్యం నుంచి విమిక్తి జరగటం లేదు. రాజకీయ అధికారం మాస్టర్ "కీ " అని అంబేద్కర్ చెప్పినట్లుగా రాజకీయ అధికారం ఎవరి చేతుల్లో ఉంటే వారే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుంది. అందుకని దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు ఇప్పటికైనా మేల్కొని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది. గ్రామ స్థాయి నుండి దివ్యాంగులు ఏకమవ్వాలి.పలు రాజకీయ పార్టీల సమావేశాల్లో రాష్ట్ర%శీ%లో ఉన్న దివ్యాంగుల జనాభాను, ఓటు బ్యాంకును ప్రకటించమని నిలదీయాలి. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించిన పార్టీలకే దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు ఓట్లు వేయాలి. దివ్యాంగ ఓటర్లులను బానిసలుగా వాడుకొంటున్న అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చరమ గీతం పాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ ప్రక్రియలో ప్రజలందరికి భాగస్వామ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక సూత్రం. ఈ దిశలో దివ్యాంగులందరు పోరాడితే ఇంకా పోయేది ఏమిలేదని చైతన్యం కావాలి.

**జై భీమ్ చైర్మన్ స్పందన..**

తెలుగు రాష్ట్రాల్లో 100 శాతం దివ్యాంగులైన కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు పెద్దమళ్ళ శ్రీనివాసరావు దివ్యాంగుల సంక్షేమం కోసం తన ఆచార్య పరిజ్ఞానంతో లెక్కలేనన్ని వేషాలు రాస్తుండడం ప్రభుత్వాలు గమనిస్తున్నప్పటికిని అయిన న్యాయం చేయకపోవడం వెనకపాటు తనాన్ని ప్రదర్శిస్తున్నందున దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ న్యాయపోరాటం చేస్తున్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ దివ్యాంగుల సంక్షేమం కోసం ఎనలేని పాటుపడుతున్నారు.రాష్ట్రం విడిపోయి నాటినప్పటినుండి ప్రస్తుత కాలం వరకు దివ్యాంగుల సంక్షేమాన్ని ఏర్పాటు చేయాలని లెక్కలేనన్ని సార్లు దివ్యాంగులు ప్రభుత్వాలను కోరుకొండడం ప్రభుత్వాలు వాళ్లను మోసగిస్తుండడం భాదేస్తుందన్నారు.దివ్యాంగులకు హామీలు ఇవ్వడం నెరవేర్చకపోవడం లాంటిది ప్రభుత్వాలకు తగదన్నారు.దివ్యాంగులకు రావలసిన రిజర్వేషన్ల వాటాలను ప్రభుత్వం పక్కగా అమలు పరిచి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో దివ్యాంగులకు తగిన ప్రాథమిక కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.గ్రామస్థాయిలలో దివ్యాంగులకు ఏమాత్రం మేలు జరగడం లేదని కనీసం రాజకీయపరంగా వాళ్లకు అవకాశం కల్పిస్తే వాళ్ళ సంక్షేమాన్ని వాళ్లే అభివృద్ధి పరుచుకుంటూ ముందుకు సాగగలుగుతారని దానికోసమైనా ప్రభుత్వం దివ్యాంగుల పట్ల మనసు కేంద్రీకృతం చేసుకోవాలని నేరుగా సూచించారు.

## పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు

**న్యూఢిల్లీ,జూన్18జై భీమ్ న్యూస్):**

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రతరమవుతుం డటంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని తరలిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ సింధు' అని నామకరణం చేసినట్లు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్న వేళ.. ఉత్తర ఇరాన్ నుంచి జూన్ 17న ఆర్మేనియాకు చేరుకున్న 110 మంది విద్యార్థులను భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. వీరంతా ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌కు బయల్దేరారు. జూన్ 19న తెల్లవారు జామున న్యూఢిల్లీకి చేరుకోనున్నారు. విదేశాల్లో ఉన్న తన పౌరుల భద్రతకు భారత్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్ నగరం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి భారత ఎంబసీ ఇప్పటికే ప్రత్యేక అడ్వైజరీని జారీ చేసింది. తక్షణమే ఆ నగరాన్ని వీడాలని కోరింది. టెహ్రాన్ వెలుపల సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని భారతీయులకు సూచించింది. ఇప్పటివరకు భారత ఎంబసీని సంప్రదించని భారతీయులు వెంటనే దౌత్యాధికారులతో కాంటాక్ట్ అవ్వాలని కోరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో ఆ రెండు దేశాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణవాసులకు సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించింది. ఇప్పటివరకూ రాష్ట్ర వాసులు ఎవరూ ప్రభావితం అయినట్లు సమాచారం లేకపోయినా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ముందుజాగ్రత్తగా ఈ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా తాము ఉంటున్న దేశాల్లో గానీ, ప్రయాణాల్లో గానీ ఇబ్బంది పడుతున్న తెలంగాణ వాసులు కింద పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చని తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది. వందన- రెసిడెంట్ కమిషనర్ పీఎస్- 91 9871999044, జి.రక్షిత్‌నాయక్, లైజన్ ఆఫీసర్- ?91 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్- ?91 9910014749, సీహెచ్ చక్రవర్తి, పౌరసంబంధాల అధికారి- ?91 9949351270.

## ఢిల్లీ పర్యటనలో.. బిజీగా మంత్రి లోకేశ్

**వరుసగా కేంద్రమంత్రులతో భేటీ**
**కర్నూలులో హైకోర్టు బెంచ్ కు సహకరించండి**
**అర్జున్ రామ్ మేఘవాల్‌తో చర్చించిన లోకేశ్**
**చిరాగ్ పాశ్వాన్‌తో పలు అంశాలపై చర్చ**

**న్యూఢిల్లీ,జూన్18జై భీమ్ న్యూస్):**

దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ' రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరికని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు. ఇకపోతే కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిశారు.. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ? రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను అన్నారు నారా లోకేష్? ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ? ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ అందించారు..

## నా ఫోన్ ట్యాపింగ్ నిజం

**విచారణకు ఎక్కడికైనా వస్తా**
**జగన్, కెసిఆర్ బంధంతో రక్త సంబంధం మటాష్**
**మీడియాతో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల**

**విశాఖపట్టణం,జూన్18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. ÷ళిసీఆర్ కోసం జగన్ నన్ను తొక్కి పెట్టాలని చూశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చె÷-లలెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు.' అని షర్మిల అన్నారు.

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

**3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ**
**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన**

**న్యూఢిల్లీ,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎ÷-లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

**రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి**
**మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు**

**రంపచోడవరం,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

## మరోమారు ఢిల్లీ పర్యటనకు సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. గురువారం ఢిల్లీలో ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ తో రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని సమాచారం. అలాగే ఏఐసీసీ పెద్దలను కలిసి పెండింగ్ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్నట్టు తెలియవచ్చింది. అలాగే పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు. టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) అనే ఎన్‌జీవోను నడిపిస్తున్నారు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన భేటీలో టోనీ÷-లబెయిర్‌తో పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూడా టోనీ÷-లబెయిర్‌తో సమావేశమవుతారని తెలియవచ్చింది. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏడాదిన్నరలో చాలా సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్ళివచ్చారు. వివిధ సందర్భాల్లో అధిష్టానం పెద్దల్ని కలిసి మంతనాలు జరిపారు. కాగా ఈ మధ్య తాజాగా ఢిల్లీ వెళ్ళి వచ్చాక రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని ఆయనను దగ్గరగా గమనిస్తున్నారు అంటున్నారు. ఇంకా చెప్పాలంటే.. కొత్త బలం వచ్చినట్టుందని, కాన్ఫిడెన్స్ లెవల్స్ కూడా పెరిగాయని చెప్పుకుంటున్నారు. గడిచిన 18 నెలలుగా.. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో ఎవరేం చేసినా.. ఏం మాట్లాడినా చూసీ చూడనట్టే సీఎం ఉన్నారు. కేబినెట్ మంత్రుల మీద రకరకాల ఆరోపణలు వచ్చినా.. అంత సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడంలేదు. కానీ, ఇప్పుడు ఆయన వైఖరి చూస్తుంటే.. అదంతా గతం. ఇక మీదట అలాంటివేవీ నడవవ్ అన్నట్టుగా ఉందని అనుకుంటున్నారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

**జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**
**డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి**
**తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సీఎం**

**హైదరాబాద్,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలనుకుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# గోదావరి వృధా జలాలను వాడుకోవాల్సిందే

**ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే**
**బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు**
**బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో**
**ఎమ్మెల్సీ కవిత వెల్లడి**

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్ల సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

# సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

**కెసిఆర్ అధ్యక్షతన త్వరలో బిఆర్ఎస్ నేతల భేటీ**
**తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధం**

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. ఊష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపధ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

**జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

# ఉత్తరాంధ్ర ఎన్‌కౌంటర్‌లో గాజర్ల రవి మృతి

**రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం**
**ఎన్‌కౌంటర్‌తో సొంతూరు వెలిశాలలో విషాదం**

**వరంగల్,జూన్ 18(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

## సిట్ కార్యాలయానికి ట్యాపింగ్ బాధితులు

**హైదరాబాద్,జూన్18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తును సిట్ వేగవంతం చేసింది. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితులకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో వాంగ్మూలం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి ఫోన్ ట్యాపింగ్ బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిస్తోంది సిట్. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చేందుకు సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ అధికారుల నుంచి తన ఫోన్ ట్యాప్ అయినట్టు సమాచారం వచ్చిందని జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది సిట్.

# హనీమూన్ మర్డర్ కేసులో మరో బిగ్ ట్విస్ట్

**షిల్లాంగ్,జూన్18(జై భీమ్ న్యూస్):**

హనీమూన్ మర్డర్ కేసులో మరో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఈ కేసులో లేని కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఇటీవల మేఘాలయలో జరిగిన రాజా రఘువంశీ హత్య దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా ప్లాన్ చేసి, హత్య కోసం కిరాయి హంతకులను నియమించుకున్నారు. మేఘాలయ హనీమూన్‌కి వెళ్లిన సమయంలో భార్య సోనమ్ దగ్గర ఉండీ తన భర్త రాజాను హత్య చేయించింది. ఈ కేసుకు సంబంధించి పోలీసు దర్యాప్తులో సోనమ్ కాల్ డేటాను విశ్లేషించగా మరో పేరు బయటకు వచ్చింది. సంజయ్ వర్మ అనే వ్యక్తికి సోనమ్ మార్చి 1 నుంచి మార్చి 25 వరకు 119 కాల్స్ చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం, అతడి మొబైల్ నెంబర్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. ఇద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్ సంభాషణలపై ఇప్పుడు పోలీసులు దృష్టిసారించారు. మే 23న మేఘాలయాలోని తూర్పు ఖాసీ హిల్స్‌లో రాజాను హత్య చేశారు. వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని లోయలో అతడి మృతదేహాన్ని జూన్ 2న గుర్తించారు. ఆ తర్వాత, జూన్ 08 సోనమ్ ఉత్తర్ ప్రదేశ్ ఘాజీపూర్ పోలీసుల ముందు లొంగిపోయింది. ఈ కేసులో రాజాను ముందుగా దావో అనే పిలిచే కత్తితో హత్య చేశారు.



# చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# ది రాజాసాబ్.. ఓ ఎమోషనల్ స్టోరీ




## చిత్రకథపై దర్శకుడు మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు. 'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్‌ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్‌ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్‌ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు. డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



# కియారా కోసం యష్ త్యాగం

కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే. అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటింగ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.



# జూలై 25కు కింగ్‌డమ్ లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బ్జడెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM